# నవతరం

RNI NO. APTEL/2014/58326

తెలుగు దినపత్రిక

సంపుటి : -13 సంచిక : 143 ఎడిషన్ ఇన్‌ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రాజమండ్రి

05-04-2026 ఆదివారం వెల : 1 /- పేజీలు : 4


## తిరుమల పవిత్రతను కాపాడాలి: వైసీపీ డిమాండ్

- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడి తొలగించాలి
- ఆలయాల్లో ప్రత్యేక పూజలతో నిరసన
- శ్రీకాకుళంలో భారీగా పాల్గొన మహిళలు






**నవతరం -శ్రీకాకుళం**

తిరుమల పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని వెంటనే పదవి నుంచి తొలగించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాకుళం నియోజకవర్గం పి.ఎన్ కాలనీలోని నారాయణ తిరుమల ఆలయంలో యువ నాయకుడు ధర్మాన రామ్ మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణదాస్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తిరుమలపై రాజకీయాలు చేయడం తగదని, భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను ఖండించారు. అనంతరం పార్టీ శ్రేణులు నినాదాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూసేకరణపై మంటలు రేపిన సిపిఎం

- పోర్టు పేరుతో భూముల దోపిడీని నిలిపివేయాలి
- 28 గ్రామాల్లో 32 వేల ఎకరాలు కార్పొరేట్లకు కాదని ఆగ్రహం
- బలవంతం చేస్తే ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిక

2లో




## యేసు బోధలు సమాజ నిర్మాణానికి అవసరం

- క్రైస్తవ సమాజానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం
- రన్ ఫర్ జీసస్ లో ఎమ్మెల్యే గొండు శంకర్ స్పష్టం
- ఎస్.ఎం.యు.పి.ఎఫ్ ఆధ్వర్యంలో కొనసాగిన ర్యాలీ
- జయహో.. యేసు పునరుత్థానుడంటూ నగరంలో రన్ ఫర్ జీసస్

2లో






## సచివాలయాల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

అందుతున్న సేవలపై నేరుగా ప్రజలకే ఫోన్

2లో





## విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం అసహ్యం

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ
- ప్రమాద స్థలాన్ని పరిశీలించి అధికారులకు గట్టి హెచ్చరిక
- మౌలిక వసతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశం

2లో

## పదవ తరగతి విద్యార్థులకు స్మరణీయ వీడ్కోలు






2లో

## టెక్కలిలో పదవీ విరమణ సర్పంచులకు ఘన సన్మానం



- పేరాడ తిలక్ ఆధ్వర్యంలో వైసీపీ కార్యక్రమం
- 130 మంది మాజీ సర్పంచుల సత్కారం
- పార్టీ శ్రేణుల భారీ హాజరు

2లో

## పట్టణ పరిశుభ్రతే లక్ష్యం



ఎమ్మెల్యే గౌతు శిరీష

2లో

## సచివాలయాల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నవతరం - పాతపట్నం**

ప్రభుత్వ సేవలు ప్రజలకు పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా అందాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. శనివారం పాతపట్నం పర్యటనలో భాగంగా ఆయన పాతపట్నం సచివాలయం-1ను ఆకస్మికంగా సందర్శించారు. సచివాలయంలోకి ప్రవేశించిన వెంటనే సిబ్బంది హాజరు పట్టీని స్వాధీనం చేసుకున్న కలెక్టర్, ఉద్యోగుల హాజరును స్వయంగా పరిశీలించారు. కొందరు సిబ్బంది ఫీల్డ్ డ్యూటీలో ఉన్నట్లు తెలుసుకున్న ఆయన, వారి కదలికలను ధ్రువీకరించేందుకు మూమెంట్ రిజిస్టర్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.
రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయానికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ వినూత్నంగా స్పందించారు. ఇటీవల పి జి ఆర్ ఎస్ ద్వారా పరిష్కరించబడిన రెండు దరఖాస్తులను యాదృచ్ఛికంగా ఎంచుకుని, నేరుగా ఆ దరఖాస్తుదారులకు ఫోన్ చేశారు. వారికి అందిన సేవల నాణ్యత, సిబ్బంది స్పందనపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.
బాధితులు తమ సమస్యలు సకాలంలో పరిష్కారమయ్యాయని, సచివాలయ సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలపడంతో కలెక్టర్ సిబ్బందిని అభినందించారు.
సచివాలయం పనితీరుపై సానుకూలత వ్యక్తం చేసిన కలెక్టర్, ప్రజల సమస్యల పట్ల ఇదే విధమైన అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రతి దరఖాస్తును బాధ్యతగా స్వీకరించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం అసహ్యం

**నవతరం - పాతపట్నం**

విద్యార్థుల భద్రత, వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. పాతపట్నంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇటీవల విద్యార్థిని మృతి చెందిన ఘటన నేపథ్యంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.
విద్యార్థులపై సరైన పర్యవేక్షణ లేకపోవడమే ఇటువంటి ఘటనలకు కారణమని పేర్కొంటూ ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్ల వద్ద రక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అలాగే మంజూరైన పనులు పూర్తి చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మోడల్ స్కూల్‌ను సందర్శించి, తాగునీటి సమస్య పరిష్కారం, నిర్మాణ పనుల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పట్టణ పరిశుభ్రతే లక్ష్యం

**నవతరం -పలాస**



పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచి, ప్రతి ఇంటినీ పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష అన్నారు. మున్సిపల్ కార్యాలయం వేదికగా మెప్మా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష గారు మాట్లాడుతూ, తడి మరియు పొడి చెత్తను వేరుచేసి, సేంద్రియ ఎరువుగా మార్చడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని పిలుపునిచ్చారు.
అనంతరం, మెప్మా రిసోర్స్ పర్సన్‌లకుఆమె చేతుల మీదుగా కంపోస్టు కిట్లను అందజేశారు.
ఈ కిట్లను సరైన పద్ధతిలో ఉపయోగించి, ఎరువును తయారుచేసే విధానాన్ని వీడియో తీసి వాట్సాప్ గ్రూపులలో పంచుకోవాలని సూచించారు. దీనివల్ల ఇతరులకు కూడా అవగాహన కలుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.
అనంతరం, పట్టణంలో చెత్త సేకరణను సులభతరం చేసేందుకు ఏర్పాటు చేసిన "చెత్తను స్వీకరించే తోపుడు బండ్లు"ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే, వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు, ఇతర అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన నూతన నీటి ట్యాంకర్లు, ట్రాక్టర్లను జెండా ఊపి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, పలువురు నాయకులు, కార్యకర్తలు, మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


## యేసు బోధలు సమాజ నిర్మాణానికి అవసరం

**నవతరం -శ్రీకాకుళం**

యేసు భోధలు మంచి సమాజ నిర్మాణ స్థాపనకు అవసర మని, శాంతి, ప్రేమతో మానవాళిని సంరక్షించే లోక రక్షకుడుగా యేసుక్రీస్తు ఉన్నారని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలో శనివారం ఉదయం శ్రీకాకుళం మండల, అర్బన్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఎస్.ఎం. యు.పి.ఎఫ్) ఆధ్వర్యంలో, రన్ ఫర్ జీసస్ ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం జరుగు తుందన్నారు. శ్రీకాకుళం నగరంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. యేసుక్రీస్తు భోధలు మాన వాళికి అనుసరణీయమని వివరించారు. ఈస్టర్ శుభాకాంక్షలను గొండు శంకర్ తెలిపారు. క్రైస్తవ సమాజానికి సంక్షేమ ఫలాలు అందిం చడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. తొలుత రన్ ఫర్ జీసస్ ర్యాలీ స్థానిక గర్ల్స్ హై స్కూల్ ఎదురుగా ఉన్న క్రిస్టియన్ వర్షిప్ సెంటర్ నుండి సూర్య మహల్, ఏడు రోడ్ల జంక్షన్, డే అండ్ నైట్ జంక్షన్ ల మీదుగా పి.ఎస్.ఎన్. ఎం.హెచ్ స్కూల్ ప్రక్కనున్న కీ స్టోన్ చర్చ్ వద్దకు చేరుకుంది.
జయహో.. యేసు పునర్థానుడై లేచి యున్నాడు అంటూ ప్రకటిస్తూ కొనసాగారు. డి.సి. డబ్ల్యు.ఏ జనరల్ సెక్రెటరీ డి.ఎల్.బి.ఎల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రెవ.డా.జోషప్ గోడి, అధ్యక్షులు డా,కె. డానియల్, ఉపాధ్యక్షులు ఎల్. సురేష్, ప్రధాన కార్యదర్శి, ఎం. క్రిస్టోఫర్, కోశాధికారి ఎం.శార, సీనియర్ అడ్వైజర్స్ బిషప్ శామ్యూల్ మోజెస్, బిషప్ శు జ్ఞానరావు, డా, దయానందరావు, బిషప్ బింకం బర్నబాస్, కమిటీ సభ్యులు .డా, జయరాజ్, రెవ. గోడి జోయల్ సన్నీ, రెవ. వెస్లీసుజ్ఞాన్, రెవ. శామ్యూల్ రాజ్, రెవ. జాన్ సురేష్ ఐజాక్, సిస్టర్ దర్శిని, మీడియా సెల్ అధ్యక్షులు ఒంపూరు రమేష్, బరియల్ గ్రౌండ్ అధ్యక్షులు రెవ. డా, మండాఎలీషా, కార్యదర్శి రెవ. నవీన్ ఎస్ఎంసిఏ కమిటీ సభ్యులు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టెక్కలిలో పదవీ విరమణ సర్పంచులకు ఘన సన్మానం

**నవతరం-టెక్కలి**



టెక్కలి నియోజకవర్గంలో పదవీ విరమణ చేసిన సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ పరిశీలకులు చల్లా రవికుమార్ సమక్షంలో టెక్కలి మండల కేంద్ర పరిధిలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా పట్టుమహాదేవి కోనేరు గట్టు పై ఉన్న శ్రీ భూవైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడు వ్యవహార శైలిపై నిరసన వ్యక్తం చేస్తూ, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం టెక్కలి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన పదవీ విరమణ చేసిన సర్పంచులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 130 మంది వైఎస్ఆర్‌సీపీ సర్పంచులు హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి అనుబంధ విభాగాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీలు, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూసేకరణపై మంటలు రేపిన సిపిఎం

**నవతరం-టెక్కలి**

పోర్టు ప్రభావిత గ్రామాల్లో బలవంతపు భూసేకరణకు దిగితే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు హెచ్చరించారు.
శనివారం టెక్కలి, సంతబొమ్మాలి మండలాల పరిధిలోని పోర్టు ప్రభావిత గ్రామాల్లో సిపిఎం నాయకులు పర్యటించారు. అనంతరం టెక్కలి కళ్యాణమండపంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, 28 గ్రామాలకు చెందిన సుమారు 32 వేల ఎకరాల భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం అభివృద్ధి కాదని మండిపడ్డారు.
తరతరాలుగా సాగుచేసుకుంటున్న రైతుల భూములను లాక్కోవడమే అభివృద్ధా అంటూ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడును ప్రశ్నించారు. భూముల జోలికి వస్తే ప్రజా ప్రతిఘటన తప్పదని స్పష్టం చేశారు.
భూసేకరణపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రెండు పంటలకు నీరు అందిస్తేనే రైతుల ఆదాయం పెరుగుతుందని, వలసలు నివారించవచ్చని పేర్కొన్నారు.
18 సంవత్సరాలు గడిచినా ఆఫ్షోర్ రిజర్వాయర్ పూర్తి కాలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బలవంతపు భూసేకరణకు దిగితే ఐక్య ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ సందర్భంగా బన్నువాడ, మోదుగవలస, ఎస్.ఆర్.కె పురం గ్రామాల్లో పర్యటించారు.
ఈ కార్యక్రమంలో నంబూరు షణ్ముఖరావు, పోలాకి ప్రసాద్‌రావు, కొల్లి ఎల్లయ్య, హనుమంతు ఈశ్వరరావు, బగాది వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే భూ పరిరక్షణ కమిటీ నాయకులు గణపతిరావు, మోహనరావు, లక్ష్మణరావు, సింహాచలం, మన్మదరావు, తాతయ్య, ఆదినారాయణ, యుగంధర్, తిరుపతిరావు, దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు.


## పదవ తరగతి విద్యార్థులకు స్మరణీయ వీడ్కోలు

**నవతరం శ్రీకాకుళం**

స్థానిక మహాలక్ష్మీ నగర్ కోలనీ, శ్రీకాకుళం పట్టణంలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో పదవ పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇచ్చిన ఆత్మీయ వీడ్కోలు వేడుక సభ( ఫేర్ వెల్ డే వేడుక) ఎంతో వైభవంగా జరుపుకొన్నట్లు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రాంప్రసాద్ మరియు బి.శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకాకుళం జిల్లా పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ కె.రాము , విశిష్ట అతిథిగా విచ్చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఎ.జి.ఎం ఎంవి. సురేష్, గౌరవ అతిథులుగా విచ్చేసిన శ్రీకాకుళం జిల్లా శ్రీ చైతన్య పాఠశాలల రీజియన్ ఇంచార్జి ఎస్.రామినాయుడు, కో ఆర్డినేటర్ ఎ.బాల రాజు , పాఠశాల అకడమిక్ డీన్ పి.కోటేశ్వర రావు , వైస్ ప్రిన్సిపాల్ పి.లోకనాథ రావు, వివిధ విభాగాల ఇంచార్జీలు తదితరులు చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవి చిత్రపటానికి మరియు శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు కీ.శే డా. బి.ఎస్.రావు చిత్ర పటాలకు పూలమాలలతో అలకరించి, జ్యోతీ ప్రజ్వలన చేశారు. కీ.శే.డా.బి.ఎస్.రావు చిత్ర పటానికి పూలమాలలతో అలంకరించి, నివాళులర్పించారు. వైద్య నిపుణులు గా,విద్యావేత్తగా, సమాజ సేవా దృక్పథుడుగా, నేటి ఆధునిక యుగానికి, ముఖ్యంగా విద్యారంగంలో ఎన్నో వినూత్న మార్పులను తీసుకు వచ్చి, దశా దిశా నిర్దేశముచేసిన మార్గ దర్శకుడుగా వారు చేసిన సేవలను ఉత్తరాంధ్ర జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఎ.జి.ఎం. ఎం.వి.సురేష్ స్మరించుకొంటూ కొనియాడారు.
అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల నివేదికను చదివి వినిపించారు. 2010వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు పదవ పరీక్షా ఫలితాలలోను, ఇంజనీరింగ్, మెడిసిన్, సివిల్స్ మరియు ఇతర పోటీ పరీక్షల్లో సాధించిన ఘన విజయాలను ప్రసంగించారు..
అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన శాస్త్రీయ, జానపద, సాంస్కృతిక నృత్యాలు, కుర్రకారును సైతం ఉర్రూతలూగించే విధముగా అదిరిపోయే స్టెప్పులతో విద్యార్థులు చేసిన పాశ్చాత్య నృత్యాలు ఆహూతులను అలరించాయి.
ఈ విద్యాసంవత్సరంలో అకడమిక్ లోను, వ్యాసరచన, సారస్వతం, వక్తృత్వం, చిత్రలేఖనం, క్విజ్, ఒలింపియాడ్ మరియు ఇతర పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ మరియు బహుమతులను ముఖ్య అతిథులు మరియు గౌరవ అతిథుల చేతుల మీదుగా బహుమతులు పంచిపెట్టారు.
ఈ కార్యక్రమంలో బలగ శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ వి.ఇంద్రమౌళి, బొబ్బిలి శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ పి.మోహన్ బాబు, ఐ.పి.ఎల్ ఇంచార్జీలు ఎ. హరిప్రసాద్, బి.జనార్ధన్, సి అండ్ ఎం బ్యాచ్ ఇంచార్జి టి.రామ్మోహన్, సివిల్స్ బ్యాచ్ ఇంచార్జి కె. ఉత్తమ్ కుమార్, ప్రైమరీ కోఆర్డినేటర్ కె.అప్పారావు,ప్రైమరీ ఇంచార్జి కె.స్వప్న, పదవ తరగతి ఇంచార్జీలు పి.రంగ బాబు మరియు యు.సురేష్ కుమార్, పాఠశాల ఏ.ఓ పి.శ్రీనివాస్, ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు ఆద్యంతం పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌పై హర్షం

- ఇచ్చాపురం సహా స్టేషన్ల విలీనం అభివృద్ధికి దోహదం
- స్టేషన్లలో మౌలిక సదుపాయాల లోపాలపై ఆందోళన
- రైళ్ల నిలుపుదలలు పెంచాలని డిమాండ్



**నవతరం-ఇచ్చాపురం**

విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌లో ఇచ్చాపురం సహా పలు స్టేషన్లు విలీనమవడంపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ డా. సిపాన గుణవతి హర్షం వ్యక్తం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, ఈ నిర్ణయం ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కృషికి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.
అయితే జాడుపూడి, బారువా, సుమ్మాదేవి, సోంపేట వంటి స్టేషన్లలో పాసింజర్ రైళ్ల నిలుపుదలలు లేకపోవడం, మౌలిక సదుపాయాల కొరత వంటి సమస్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.
ముఖ్యంగా సోంపేట స్టేషన్‌లో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.
ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అధికారులకు లేఖ పంపినట్టు తెలిపారు.

# ప్రజలు ఇలా మారితే దేశం ఇలా కూలిపోతుంది




ఒక చిన్న దేశం ఉంది. పేరు సుధారాష్ట్రం. ఒకప్పుడు అది అభివృద్ధి, విలువలు, జ్ఞానం అన్ని కలగలిపిన దేశం. అక్కడి ప్రజలు చదువుకి ప్రాముఖ్యత ఇస్తారు. గురువులను దేవుళ్లలా భావిస్తారు. నాయకులను ఎన్నుకునే ముందు వారి నిష్పక్షపాతత, నైపుణ్యం, ప్రజాసేవ గురించి ఆలోచిస్తారు.

కానీ కాలం మారింది. ఒక రోజు నుంచి ఆ దేశంలో ఒక మెల్లని మార్పు మొదలైంది. పాఠశాలల్లో నిజమైన విద్య తగ్గింది. పుస్తకాలలో ఉన్న విలువలు కేవలం పరీక్షల కోసం మాత్రమే మిగిలిపోయాయి. గురువుల గౌరవం తగ్గింది. పిల్లలకు ప్రశ్నించడం నేర్పడం మానేశారు. కేవలం గుర్తుపెట్టుకోవడం మాత్రమే నేర్పించారు.

ఇదే సమయంలో రాజకీయాల్లో కొత్త తరహా నాయకులు వచ్చారు. వారు మాటల్లో గొప్పగా మాట్లాడతారు కానీ పనుల్లో శూన్యం. ప్రజల భావోద్వేగాలను ఉపయోగించుకోవడం వాళ్లకు బాగా వచ్చేది. నిజాలు చెప్పడం కంటే అబద్ధాలను ఆకర్షణీయంగా చెప్పడం వాళ్లకు సులువు.

చదువు బలహీనపడిన ప్రజలు నిజం, అబద్ధం మధ్య తేడా గుర్తించలేకపోయారు.

ఎన్నికలు వచ్చాయి. ముందు ప్రజలు నాయకుల పనిని చూసి ఓటు వేసేవారు. ఇప్పుడు మాత్రం కేవలం మాటలు, మాయలు, చిన్న చిన్న ప్రయోజనాల కోసం ఓటు వేయడం ప్రారంభించారు. అసమర్థులు, అనుభవం లేని వారు కానీ చతురతతో మాట్లాడగల వారు కుర్చీలపై కూర్చున్నారు.

కొన్ని సంవత్సరాలు గడిచాయి. దేశం మారిపోయింది. ఆర్థిక వ్యవస్థ క్షీణించింది. ఉద్యోగాలు తగ్గిపోయాయి. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. యువత దారి తప్పుతోంది. ప్రజలు సమస్యలను అర్థం చేసుకునే స్థితిలో లేరు ఎందుకంటే వాళ్లకు ఆలోచించే శక్తి ఇవ్వలేదు.

ఒక రోజు రామయ్య అనే వృద్ధుడు తన మనవడితో మాట్లాడుతున్నాడు. తాతయ్యా మన దేశం ఇలా ఎందుకు అయిపోయింది అని బాలుడు అడిగాడు. రామయ్య నెమ్మదిగా నవ్వాడు కానీ ఆ నవ్వులో బాధ ఉంది. మనం తుపాకులతో కాదు బాబూ మనమే మన దేశాన్ని నాశనం చేసుకున్నాం అన్నాడు. ఎలా తాతయ్య అని బాలుడు అడిగాడు.

చదువుని తక్కువ చేసి అబద్ధాల్ని నిజాలుగా నమ్మి అసమర్థులను నాయకులుగా ఎన్నుకుని అని రామయ్య చెప్పాడు.

కొద్దిసేపు ఆగి అతను మళ్లీ అన్నాడు విద్య ఉన్న చోట విమర్శ ఉంటుంది. విమర్శ ఉన్న చోట మంచి నాయకులు వస్తారు. విద్య లేకపోతే ప్రశ్నలు ఉండవు. ప్రశ్నలు లేకపోతే నాశనం తప్పదు. మనవడు ఆలోచనలో పడ్డాడు. ఆ రోజు అతనికి ఒక విషయం అర్థమైంది దేశాన్ని కాపాడేది సైన్యం మాత్రమే కాదు విద్య, అవగాహన, సరైన నిర్ణయం తీసుకునే ప్రజలే నిజమైన రక్షకులు.

ఆ చిన్న బాలుడు ఒక నిర్ణయం తీసుకున్నాడు. నేను మంచి విద్య నేర్చుకుంటాను నిజం తెలుసుకుంటాను మరియు సరైన నాయకులను ఎన్నుకునే వ్యక్తిగా మారుతాను.

ఆ రోజు నుంచి సుధారాష్ట్రం మళ్లీ మారడం ప్రారంభించింది.

రచన : తేరాల రాజేంద్ర ప్రసాద్ గుప్తా
చరవాణి : 9297109223
హైదరాబాద్ - 37

# ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో.. 12 నామాలతో పుట్ట రూపంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం



ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సమీపంలోని తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, స్వయంభూ క్షేత్రం. భరద్వాజ మహర్షి తపస్సుతో, కృష్ణానది ఒడ్డున వెలసిన పవిత్ర స్థలం. ఇక్కడ 12 నామాలతో స్వయంభూవుగా వెలసిన స్వామివారిని దర్శించుకుంటే సంతాన ప్రాప్తి, కష్టాల నుండి విముక్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. చైత్రశుద్ధ పౌర్ణమి నాడు ఇక్కడ స్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈ క్షేత్రంలో భరద్వాజ మహర్షి ఘోర తపస్సు చేసి, నారాయణుడిని సాక్షాత్కరించుకున్నారు. ఆయన తపస్సుకు మెచ్చి శ్రీ వేంకటేశ్వరుడు పుట్ట రూపంలో, 12 నామాలతో స్వయంభూవుగా వెలిశారు. కృష్ణా నదికి ఆవలి ఒడ్డున ఉన్న ఏ క్షేత్రంలో భారత్వజలు కృష్ణానది జలాలతో స్వామివారికి అభిషేకం చేశారని పురాణాలు చెబుతున్నాయి ఇక్కడ నిత్యం భారతదేశ గోత్రోక్తశీగా పూజలు జరుగుతాయి.

ఉత్తర రూపంలో పూజించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం. ప్రపంచంలోనే అత్యధిక పుణ్యక్షేత్రాలకు మన అఖండ భారతదేశం పుట్టినిల్లు. ప్రపంచం మొత్తం వెంకటేశ్వర స్వామికి ఆలయాలు ఉన్నాయి కానీ ఈ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయానికి ఒక ప్రత్యేకత ఉన్నది. ఇక్కడ పుట్ట రూపంలో శ్రీనివాసుని ఈ దేవాలయంలో కొలుస్తారు అన్ని వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ప్రముఖంగా దర్శించుకోవడం జరుగుతుంది.

ఈ దేవాలయ మహత్యం తెలియజెప్పే స్థల పురాణం ఒకటి ప్రాచుర్యంలో ఉంది. త్రేతాయుగంలో భరద్వాజ మహర్షి దక్షిణ హిందూ దేశం వెళ్ళిన సందర్భంలో కృష్ణానదికి దగ్గరలో ఉన్న కొండమీద ఆశ్రమం నిర్మించుకుని కఠోర తపస్సు చేశాడు. మహర్షి తపస్సుకు మెచ్చిన మహావిష్ణువు ప్రత్యక్షమై "ఏం కావాలో కోరుకో" అన్నాడు.

అందుకు బదులుగా భరద్వాజ మహర్షి "పరమేశ్వరా, ప్రజలు తమ కష్టనష్టాలు చెప్పుకుని సేద తీరడానికి ఇక్కడో ఆలయం కావాలి. అప్పుడే వారు సేద తీరగల్గుతారు, సంతోషించగల్గుతారు. అందుగ్గానూ నీ అంశను వేల్పుగా ప్రసాదించు. ప్రజలను సంరక్షించడానికి ఈ పవిత్ర పర్వతంమీద నిలుపు. ఇక్కడ దగ్గరలో నదీ ప్రవాహం ఏమీ లేనందున నిర్మల జల తరంగిణి కూడా ఏర్పాటు చేయి' అని కోరాడు భరద్వాజ మహర్షి పరమేశ్వరుడు అలాగేనని తల పంకించి, అభయమిచ్చి అంతర్ధానమయ్యాడు. మర్నాడు తెల్లవారురఝామున తిరుమలగిరి కొండపై మహా తేజస్సుతో, అఖండ శిలారూపంలో వేంకటేశ్వర స్వామి స్వయంభువుగా అవతరించాడు. చిత్రంగా వేంకటేశ్వరుని వెనుకభాగంలో పెద్ద శిలా వల్మీకం కూడా వెలసింది. ఆ పెద్ద రాతి పుట్ట, వేంకటేశ్వరుడు కలిసి ఉండటం విశేషం.

అంతకంటే గమ్మత్తయిన విషయం ఏమంటే వేంకటేశ్వరునికి తూర్పున స్వామివారి ఎడమకాలిపద ఘట్టనతో కోనేరు ఏర్పడింది. ఏకశిలలో పాదం ఆకృతిలో కోనేరు వెలసింది.

## పుణ్యక్షేత్రం చరిత్ర

తిరుమలగిరి ఆలయానికి సంబంధించిన పౌరాణిక కథ చాలా ఆసక్తికరమైనది. జగ్గయ్యపేట మండలం, ముక్త్యాల గ్రామంలో కృష్ణా నదికి అవతలి ఒడ్డున భరద్వాజుని పేరుతో ఒక కొండ రూపంలో ఆశ్రమం ఉందని నమ్ముతారు. వాస్తవానికి ఇది గుంటూరు జిల్లాలోని మడిపాడులో ఉంది. ఒకానొకప్పుడు, శ్రీమన్నారాయణ స్వామి సర్వశక్తిమంతుడు, సర్వం అని, మానవుల కోరికలను తీర్చగలడని భావించి, ఆయన దర్శనం కోసం భరద్వాజ మహర్షి కఠోర తపస్సు చేశారు. ఆయన తపస్సుకు ప్రసన్నమైన స్వామి,తిరుమలగిరి కొండపై పన్నెండు నామాలతో ఒక పుట్ట రూపంలో ప్రత్యక్షమయ్యారు. ఇది ఒక అద్భుతమైన ఆవిర్భావం. ఆ తరువాత భరద్వాజ మహర్షి ఎంతో సంతోషించి, కృష్ణానది నుండి నీటిని తెచ్చి అభిషేకం, పూజలు నిర్వహించారు. అప్పటి నుండి నిత్య పూజలతో పాటు భరద్వాజ గోత్రాల పారాయణం కొనసాగుతూనే ఉంది. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పౌర్ణమి నాడు కళ్యాణ మహోత్సవం జరుపుకుంటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాన్ని దర్శించి ఈ వేడుకల్లో పాల్గొంటారు.

అక్కడ కోనేరులో స్వామివారి పాద రూపంలో ఉన్న విగ్రహం చూడటానికి నిజంగా ఉత్కంఠ భరితంగా ఉంది. భక్తులను ప్రభావితం చేస్తుంది. ఆ కొండ చుట్టూ ఆంజనేయస్వామి కాపలా కాస్తున్నారని ,మల్లేశ్వర స్వామి ఆలయాన్ని పాలిస్తున్నారని మరో కథనం. ఆ స్వామి ఆలయ ప్రాంగణంలో వరాహ స్వామి కూడా ఉన్నాడు ఈ ఆలయం ప్రతిరోజూ సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు తెరచి ఉంటుంది సూర్యాస్తమయం తర్వాత స్వామివారి దర్శనం కోసం ఏ భక్తుడు కొండ ఎక్కడానికి సాహసించడు.

## ఆలయాన్ని చేరుకునే మార్గాలు

ఇది విజయవాడ మరియు హైదరాబాద్ మధ్య జాతీయ రహదారిపై ఉన్న జగ్గయ్యపేట రోడ్ జంక్షన్ నుండి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది ఇది జగ్గయ్యపేట నుండి 15 కిలోమీటర్లు విజయవాడ నుండి 75 కిలోమీటర్ల దూరంలో ఉంది జగ్గయ్యపేట మీదుగా విజయవాడ హైదరాబాద్ మచిలీపట్నం ఖమ్మం నల్గొండ గుంటూరు లకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలు ఉన్నాయి.



" కావ్యసుధ "
'వాఙ్మయ భూషణ'
" సాహితీ శిరోమణి "
" కవన సాగర "
'ఆధ్యాత్మిక సాహిత్య సామ్రాట్'
" ఆధ్యాత్మిక సాహితీ వ్యాస భూషణ్ "
9247313488 :
హయత్ నగర్ :
హైదరాబాదు

# కాంట్రాక్ట్ లెక్చరర్లపై వేసవిలో వేధింపులు

- అడ్మిషన్ల కోసం ఫీల్డ్ వర్క్‌పై ఆగ్రహం
- ప్రభుత్వ లెక్చరర్లకు వేరే నిబంధనలు ఎందుకు..?
- చర్యలు తీసుకోవాలని యూనియన్ డిమాండ్

**నవతరం శ్రీకాకుళం**

ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, గెస్ట్ లెక్చరర్లను మండుటెండలో అడ్మిషన్ల కోసం ఫీల్డ్ వర్క్ చేయించడం అన్యాయమని ప్రైవేట్ టీచర్స్ ఒ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగు మన్మధరావు విమర్శించారు.

ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల ప్రకారం కాలేజీలు మధ్యాహ్నం 12:30 వరకు మాత్రమే పనిచేయాల్సి ఉన్నప్పటికీ, అదనంగా సాయంత్రం వరకు పనిచేయిస్తున్నారని తెలిపారు. ప్రశ్నిస్తే ఉద్యోగం నుంచి తొలగిస్తామని ప్రిన్సిపల్స్ బెదిరిస్తున్నారని ఆరోపించారు.

అదే కాలేజీలో పనిచేస్తున్న ప్రభుత్వ లెక్చరర్లకు ఈ నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు.



వేసవిలో ఫీల్డ్ వర్క్ వల్ల అనారోగ్యం పాలవుతున్నామని, అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శ్రీకాకుళం జిల్లాలో ఆరోగ్యశ్రీ సేవలు యథావిధిగా కొనసాగుతున్నాయి

జిల్లా కోఆర్డినేటర్ పి. అవని

**నవతరం శ్రీకాకుళం**

జిల్లాలో ఆరోగ్యశ్రీ సేవలు పూర్తిగా యథావిధిగా అందుబాటులో ఉన్నాయని ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ పి. అవని శనివారం పేర్కొన్నారు. ఆయన కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో, ప్రస్తుతం జిల్లాలో 99 శాతం హాస్పిటల్‌లలో ఆరోగ్యశ్రీ సేవలు నడుస్తున్నట్లు వివరించారు. ఈ నెల 6వ తేదీ సోమవారానికి రాష్ట్రమంతా 100 శాతం హాస్పిటల్ సేవలు అందుబాటులోకి రాబోతున్నాయని, అందుకే జిల్లా ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని, అపోహలను నమ్మకూడదని పి. అవని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. అంతేకాక, ప్రజలు అవసరమైన వైద్యసేవలు సకాలంలో పొందగలరని, అన్ని హాస్పిటల్‌లు నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్నాయని ఆయన చెప్పారు. జిల్లాలో ఆరోగ్యశ్రీ సేవలు యథావిధిగా కొనసాగుతున్నందున, ప్రజలు వైద్యసేవలలో ఎటువంటి అంతరాయం లేకుండా సౌకర్యాన్ని



పొందుతారని పి. అవని హామీ ఇచ్చారు.

# రెవెన్యూ సర్వీసుల సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్

- శ్రీకాకుళం జిల్లా కార్యవర్గ కాలం ముగింపు
- ఏప్రిల్ 19న ఎన్నికలు నిర్వహణ
- ఎన్నికల అధికారుల నియామకం పూర్తి

**నవతరం శ్రీకాకుళం**

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసుల సంఘం శ్రీకాకుళం జిల్లా శాఖ ప్రస్తుత కార్యవర్గం కాలపరిమితి ముగియడంతో 2026-2029 కాలానికి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారిగా జి. శ్రీరామమూర్తి (పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు), సహాయ ఎన్నికల అధికారిగా ఎ. సాయికామేశ్వరరావు, పరిశీలకుడిగా సిఎచ్. బంగారరాజును నియమించారు.

ఈ మేరకు ఈ నెల 19వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎలక్షన్ ఆఫీసర్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# "గ్యాస్..కు ఎంత ఇయ్యాలే తమ్మీ"



"గ్యాస్..కు ఎంత ఇయ్యాలే తమ్మీ" అని అడగటం మానేసి, రశీదు అడగండి అని వినియోగదారులను చైతన్యపరిచారు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్.. వివరాల్లోకి వెళ్తే..నల్గొండ జిల్లా చండూరు సమీపం లో ఓ మారుమూల గ్రామంలో గ్యాస్ సిలిండర్ లను సరఫరా చేస్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు రఘునందన్..అక్కడ గ్యాస్ బండ ల కోసం వేచి చూస్తున్న వారితో..ఇలా మాట్లాడారు. "గ్యాస్..కు ఎంత ఇస్తున్నారమ్మ 1030 ఇస్తున్నాం సార్..అని బదులిచ్చారు.రశీదు కూడా ఇవ్వటం లేదని చెప్పారు.దీంతో గ్యాస్ అక్రమాలపై కఠిన చర్య తీసుకుంటామని రఘునందన్ హెచ్చరించారు.గ్యాస్ ఏజన్సీ నిర్వహణ వ్యాపారం కాదని,సేవా భావం తో కూడినదని స్పష్టం చేశారు.అక్రమ వసూళ్లకు పాల్పడే డెలివరీ బాయ్ ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం తథ్యం అని రఘునందన్ హెచ్చరించారు.

# అరసవిల్లి గురువుకు అరుదైన గౌరవం

- సన్మానాల శిఖరానికి చేరిన నాగేశ్వరరావు
- పియుసి చైర్మన్ కూన రవికుమార్ చేతుల మీదుగా సన్మానం
- కళాకారులను తీర్చిదిద్దిన గురువుకు ప్రశంసలు
- సరస్వతి మాత జ్ఞాపికతో గౌరవం
- 999వ సన్మానం పొందినందుకు ఆనందం వ్యక్తం



**నవతరం శ్రీకాకుళం**

శ్రీకాకుళం పట్టణం అరసవిల్లికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, చిత్రకారుడు, సంగీత దర్శకులు కళా దర్శకులు, కథా రచయిత అయిన మణిపాత్రుని నాగేశ్వరరావుకు పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అన్ని కలలో అరితేరిన నాగేశ్వరరావు పలువురు కళాకారులు తయారు చేయడమే కాకుండా, అనేక బహుమతులు సన్మానాల పొందడం విశేషమని అన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో నాగేశ్వరరావు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్, ఆముదాలవలస పూర్వపు అధ్యక్షురాలు పల్లె తేజ లక్ష్మి, అందించిన సరస్వతి మాత జ్ఞాపకను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఏ కార్యదర్శి ఎం పి వి ఆర్ మూర్తి, రామారావు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే రోజున తనకు ఈ సన్మానం దక్కడం చాలా సంతోషమని, ఇది తనకు 999వ సన్మానమని అన్నారు.

# మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కావాలి

**నవతరం-పాలకొండ**

- వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి
- దళారుల చేతిలో రైతులు నష్టపోతున్నారు
- స్పందించకపోతే ఆందోళన హెచ్చరిక

మొక్కజొన్న పంటను వెంటనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ, దళారులు రూ.1600--1700కే కొనుగోలు చేస్తూ రైతులను నష్టపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

లక్ష టన్నుల వరకూ పంట మార్కెట్లోకి వస్తున్నా ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విచారకరమన్నారు.



రైతులు సచివాలయాల్లో వినతిపత్రాలు ఇవ్వాలని, స్పందన లేకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# అరసవల్లిలో అన్నదానం కోసం రూ.1.11 లక్షల విరాళం

- సూర్యనారాయణ స్వామి సేవలో భక్తుల దానం
- దాతలకు వేదమంత్రాలతో ఆశీర్వాదం

**నవతరం శ్రీకాకుళం**

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో అన్నదాన పథకం కోసం రూ.1,11,000 విరాళాన్ని భక్తులు అందజేశారు. శ్రీకాకుళం వాస్తవ్యులు కీర్తిశేషులు కొత్తకోట సూర్యనారాయణ గారి పేరుమీద వారి భార్య అన్నపూర్ణమ్మ ఈ విరాళాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, సీనియర్ అసిస్టెంట్ చక్రవర్తికి అందజేశారు.

ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి, స్వామివారి ప్రసాదాలు మరియు చిత్రపటం అందజేశారు.



ఈ కార్యక్రమం డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె.ఎన్.వి.డి.వి ప్రసాద్ పర్యవేక్షణలో జరిగింది.

# ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి: డా. సింధూర



**నవతరం శ్రీకాకుళం**

- సింగుపురం బాధితులను పరామర్శించిన బీజేపీ నేత
- శీతల పానీయాల వల్ల అస్వస్థత ఘటన
- వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి సూచన

ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు, ఎం.ఎస్ ఈఎన్టీ వైద్యురాలు డా. పైడి సింధూర సూచించారు.

సింగుపురం గ్రామంలో కొండమ్మ తల్లి జాతర సందర్భంగా బాదం మిల్క్ వంటి పానీయాలు సేవించి కొందరు అస్వస్థతకు గురైన బాధితులను ఆమె పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైతే సింధూర హాస్పిటల్ ద్వారా ఉచిత చికిత్స అందిస్తామని తెలిపారు.

వేసవిలో బయట పానీయాలు, ఆహారాలకు దూరంగా ఉండాలని, కాచిన నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవాలని సూచించారు. శీతల పానీయాలను తగ్గిస్తే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సురవరపు పద్మ, ముత్యాల గౌతమి, వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# పూజ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

- బాధిత కుటుంబానికి 15 లక్షల పరిహారం డిమాండ్
- గురుకులంలో నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ
- కలెక్టర్‌ను కలిసి జెఏసి వినతి

**నవతరం-పాతపట్నం**



పాతపట్నంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో 7వ తరగతి విద్యార్థిని పూజ మృతి ఘటనపై దళిత సంఘాల జెఏసి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసి సమగ్ర, నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బాధిత కుటుంబానికి కనీసం ?15 లక్షల పరిహారం ఇవ్వాలని కోరింది. గురుకులంలో కూలిపోయిన ప్రహరీ గోడను పునర్నిర్మించకపోవడం, పర్యవేక్షణ లోపాలు వంటి నిర్లక్ష్యాల వల్లే ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. జిల్లా పర్యవేక్షణ అధికారిపై విచారణ జరిపించాలని, సిబ్బందిని మార్చాలని, విద్యార్థుల భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు దుర్గాసి గణేష్, మిస్కా కృష్ణయ్య, యడ్ల గోపి, బొకర మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో తీవ్రంగా త్రాగునీటి ఎద్దడి

- వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్
- మినరల్ వాటర్ ధరల దోపిడీపై ఆగ్రహం
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి



**నవతరం శ్రీకాకుళం**

జిల్లాలో పలు గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రభుత్వం మరియు అధికారులు తక్షణమే స్పందించాలని డీసీసీ అధ్యక్షులు సనపల అన్నాజీ రావు కోరారు. పాతపట్నం, టెక్కలి, పలాస, ఇచ్చాపురం నియోజకవర్గాల గ్రామాల్లో నీటి కొరత ఎక్కువగా ఉందని తెలిపారు. దీనిని ఆసరాగా తీసుకుని మినరల్ వాటర్ సంస్థలు అధిక ధరలకు క్యాన్లు విక్రయిస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు.

ఎండ తీవ్రత పెరగనున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకుని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# బాలల సంక్షేమానికి రాజీలేని కృషి

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్లా మధుసూధన రావు

**నవతరం శ్రీకాకుళం**

రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా రాజీలేని కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్లా మధుసూదనరావు పేర్కొన్నారు. బాలల సంక్షేమం, వారి విద్యా, ఆరోగ్య హక్కుల పట్ల కమిషన్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని ఆయన తెలిపారు. గత రెండు రోజులుగా జిల్లాలో పర్యటిస్తున్న ఆయన ఆర్ అండ్ బి అతిథి గృహంలో మాట్లాడారు. ఎక్కడైనా బాల కార్మిక వ్యవస్థ లేదా బాల్య వివాహాలు వంటి అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. బాలల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.



Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at : Kranthi Publications, D.No.2-504/1, **Aditya Nagar** Colony, **Arasavilli,** Srikakulam,Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, **Published at :** Kranthi Publications, D.No.2-504/1, Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, Editor : **SIRIGIRI VARADARAJU**, Email: navataramraju@gmail.com, **Cell : 9959007255, 8340844777**